# **భౌతిక రసాయన శాస్త్రం ?  భౌతిక రసాయన శాస్త్రములు ?  -  ఏమని పిలవాలి ? ఎందుకు ?**

ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రముల నందు 2013-14 విద్యా సంవత్సరంలో మారిన 8 వ తరగతి పాఠ్య పుస్తకం మీద భౌతిక రసాయన శాస్త్రం అని ముద్రించబడినది. 2013-14 విద్యా సంవత్సరంలో మారిన 9 వ తరగతి పాఠ్య పుస్తకం మీద భౌతిక రసాయన శాస్త్రం అని ముద్రించబడినది. 2014-15 విద్యా సంవత్సరంలో మారిన 10వ తరగతి పాఠ్య పుస్తకం మీద భౌతిక రసాయన శాస్త్రం అని ముద్రించబడినది.

ఇలా ఎందుకు వాడవలసి వచ్చిందో మాకయితే ఏమీ అర్థం కాలేదు. ఈ పాఠ్యపుస్తకాన్ని భౌతిక రసాయన శాస్త్రం అని అనవలెనా? లేదా భౌతిక రసాయన శాస్త్రములు అని అనవలెనా? గతంలో ఎన్నో సంవత్సరాల నుండి భౌతిక రసాయన శాస్త్రములు అని వాడుతూ వచ్చాము. ప్రభుత్వ పాఠ్య పుస్తకాల మీద కూడా భౌతిక రసాయన శాస్త్రములు అనే ముద్రించినారు. మరి ఇపుడు సి.సి.ఇ. విద్యా విధానంలో మారిన పాఠ్యపుస్తకాల మీద హఠాత్తుగా భౌతిక రసాయన శాస్త్రం అని ముద్రించబడుట జరిగినది. ఇంతకీ ఏది సత్యము? పుస్తకము మారినది కాబట్టి పేరు మార్చవలసి వచ్చినదా? పేరు మార్చకపోతే పాత పేరును కాపీ కొట్టినారనే అపవాదు వస్తుందనే ఆలోచనతో పేరు మార్చినారా? ఏది వాడినా ఎవరు ఇలాంటివి పట్టించుకుంటారు అనే అపోహతోనా?

నూతనంగా వాడబడుతున్న భౌతిక రసాయన శాస్త్రం అనే పదము సరియైనదయితే, దీనిని ఎవరు ప్రవేశపెట్టారు? ఎప్పుడు ప్రవేశ పెట్టారు? ఈ నూతన ఆవిష్కరణకు గాను వారికి లభించిన బహుమతులు గానీ లేదా బిరుదులు గానీ ఏవైనా ఉన్నాయా?

Physical Sciences అనగా Physics, Chemistry, Astronomy, Space, మరియు Earth Science వంటి శాస్త్రాల కలయిక. Physical అనగా **భౌతిక** మయిన అనే అర్థం తో ఈ శాస్త్రాలను ఏర్పరచడం జరిగినది. సాధారణ అర్థంలో Physical Science అనగా Physics. Physical Science అనేది పదార్థం, శక్తి, చలనము, బలము , గురుత్వము మొదలగు అంశాలకు సంబంధించినది.

ప్రత్యేకించి వాడే సందర్భంలో Physics, Chemistry, Astronomy, Space మరియు Earth Science లలో ఏ ఒక్క దానినైనా Physical Science అనవచ్చు. అంటే Chemistry లో భౌతికమైన పదార్థాల రసాయన ధర్మాలు, చర్యలు మొదలగు అంశాలు ఉంటాయి. Astronomy లో భౌతికమైన పదార్థాలయిన భూమి వంటి ఖగోళ వస్తువులు, వాటి చలనం మొదలగు అంశాలు ఉంటాయి. Space లో భౌతికమైన పదార్థాలయిన వాయు రాశులు , వాటి మధ్య బలాలు, శక్తి పరివర్తన మొదలగు అంశాలు ఉంటాయి. Earth Science లో భౌతికమైన పదార్థాలయిన మృత్తిక, ఖనిజాలు, మూలకాలు మొదలగు అంశాలు ఉంటాయి. విడి విడిగా ఏ ఒక్క దానినైనా Physical Science అనవచ్చును గానీ అన్ని అంశాలను కలిపి Physical Science అనరాదు. **Physical Sciences** అని మాత్రమే అనాలి. 8 వ తరగతి, 9 వ తరగతి, 10 వ తరగతి పాఠ్యపుస్తకములలో భౌతిక శాస్త్ర అంశాలు (కాంతి, పని, బలం, ... వంటివి), రసాయన శాస్త్ర అంశాలు ( ప్లాస్టిక్స్, రసాయన చర్యలు, సమీకరణాలు, పదార్థం, ద్రావణాలు, ... వంటివి), ఖగోళ శాస్త్ర అంశాలు ( ఖగోళాల మధ్య గురుత్వాకర్షణ, సౌర కుటుంబం, ... వంటివి) మరియు భూ విజ్ఞాన శాస్త్ర అంశాలు (లోహాలు, వాటి నిష్కర్షణ, ... వంటివి) ఇవ్వబడినవి.

కనుక ఈ పాఠ్యపుస్తకాన్ని తప్పనిసరిగా **Physical Sciences** అని మాత్రమే అనాలి. భాషలో సౌలభ్యతను బట్టి ఆంగ్లంలో ఒకవేళ ప్రత్యేకించి పిలువ వచ్చునేమో కానీ తెలుగులో మాత్రం ఈ పాఠ్య పుస్తకాన్ని **భౌతిక శాస్త్రం** అని గానీ లేదా **భౌతిక రసాయన శాస్త్రములు** అని గానీ పిలువ వచ్చును. అంతే తప్ప **భౌతిక రసాయన శాస్త్రం అని పిలువరాదు.** భౌతిక రసాయన శాస్త్రం అంటే Physical Chemistry అవుతుంది గానీ Physical Sciences కాదు.

తెలుగు వ్యాకరణ రీత్యా కూడా భౌతిక శాస్త్రం మరియు రసాయన శాస్త్రం ల కలయిక భౌతిక రసాయన శాస్త్రములు (ద్వంద్వ సమాసం) అవుతుంది. కనుక దయచేసి ఈ విషయం పట్ల కొంత ఆలోచించి సముచితమైనట్లు భావించబడినచో **8 వ, 9 వ, మరియు 10 వ తరగతి పాఠ్యపుస్తకముల శీర్షికను ఆంగ్ల మాధ్యమంలో Physical Sciences అని మరియు తెలుగు మాధ్యమంలో భౌతిక రసాయన శాస్త్రములు అని మార్చవలసినదిగా కోరుచున్నాము. ( లేదా ) ఆంగ్ల మాధ్యమంలో Physical Science అని ఉన్నది కనుక తెలుగు మాధ్యమంలో దానిని భౌతిక శాస్త్రం మార్చగలరని మనవి చేయుచున్నాము.**

ధన్యవాదములు.

ఇట్లు
భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు.

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com